RNI-TELTEL/2017/72695

30 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :176

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



## నిరుద్యోగుల నిరసనపై లాఠీ!

### అన్ని టీచర్ పోస్టులకు కలిపి నోటిఫికేషన్ ఇవ్వాలని డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల డిమాండ్

### విద్యాశాఖ కమిషనర్ ఆఫీసు ముట్టడి | పలువురి అరెస్టు.. పోలీసుల లాఠీఛార్జి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఖాళీగా ఉన్న అన్ని ఉపాధ్యాయ పోస్టులను కలుపుకొని నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ టీచర్ అభ్యర్థులు మరోసారి కమిషనర్ కార్యాలయ ముట్టడికి మంగళవారం యత్నించారు. వందలాది సంఖ్యలో డీఎడ్, బీఎడ్ అభ్యర్థులు వివిధ జిల్లాల నుంచి నగరానికి తరలిరావడంతో పోలీసులు ఎక్కడికక్కడే అరెస్టులు చేశారు. బషీర్‌బాగ్ నుంచి అసెంబ్లీ వైపునకు దూసుకెళ్లేందుకు నిరసనకారులు ప్రయత్నించగా పోలీసులు లాఠీలకు పని చెప్పారు. దీంతో ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. తెలంగాణ డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం, నిరుద్యోగ జేఏసీ, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ముట్టడికి ఎంపీ ఆర్ కృష్ణయ్య మద్దతు తెలిపారు. నిరసన కార్యక్రమం సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రావుల రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, లక్షలాది మంది అభ్యర్థులు ఏడేళ్లుగా ఎదురుచూస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్లో కేవలం 5,089 పోస్టులను మాత్రమే చూపడం తమను మోసం చేయడమేనన్నారు. 13,086 టీచర్ పోస్టులను భర్తీ చేస్తామంటూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని మరచిపోవడం సరికాదన్నారు. విద్యాశాఖలో పదవీ విరమణ చేసిన వారి ఖాళీలు 10 వేల పోస్టులను కూడా కలుపుకొని అన్నింటికి ఎన్నికలలోపే నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసులు విచక్షణారహితంగా కొట్టడంతో ఎంతోమందికి తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. డీఎస్సీని ఆన్‌లైన్‌లో కాకుండా ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని కోరారు. డీఎడ్, బీఎడ్ అభ్యర్థులపై పోలీసులు లాఠీచార్జ్‌కి పాల్పడటం దుర్మార్గ చర్య అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. నిరుద్యోగుల పోరాటానికి బీజేపీ అండగా ఉంటుందన్నారు.

**హామీ అమలు చేయమంటే కొడతారా?: షర్మిల**

అసెంబ్లీలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం 13086 టీచర్ పోస్టులను భర్తీ చేయాలని అభ్యర్థులు అడిగితే లాఠీలతో కొడతారా అంటూ వైఎస్సార్టీపీ అధినేత్రి షర్మిల ప్రశ్నించారు. మాట తప్పితే తలనరుక్కునే నైజం నిజంగా కేసీఆర్‌కు ఉంటే టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వివరాలు 2లో..

## చెల్లని నాణాన్నిఎన్టీఆర్ పేరు మీద విడుదల చేశారు

**ఆధార్ తో లింక్ తర్వాత దొంగ ఓట్లు బయటికి వస్తున్నాయి**

**ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచిన కుటుంబ సభ్యులు మళ్ళీ నిన్న కలిసినట్లుగా ఉంది**

**2014, 2019 ఎన్నికల్లో టైమ్స్ నౌ చెప్పినట్లుగానే వైయస్ఆర్ సీపీకి సీట్లు వచ్చాయి**

**మంత్రి కారుమూరి నాగేశ్వరరావు**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** చెల్లని నాణాన్ని నందమూరి తారక రామారావు పేరు మీద విడుదల చేశారని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ నాణెం ప్రజల్లో చలామణి అయ్యేలా ఉండాలని చెప్పారు. మంగళవారం తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో దొంగ ఓట్లను పుట్టించిందే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అని విమర్శించారు. ఆధార్ కార్డుతో లింక్ తర్వాత దొంగ ఓట్లు బయటికి వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచిన కుటుంబ సభ్యులు మళ్ళీ నిన్న కలిసినట్లుగా ఉంది అని మంత్రి వ్యాఖ్యానించారు. నిన్న జరిగిన కార్యక్రమానికి ఎన్టీఆర్ భార్య లక్ష్మీపార్వతిని ఎందుకు పిలువలేదని మంత్రి ప్రశ్నించారు. తూనికలు, కొలతల్లో మోసాలకు పాల్పడుతున్న పలు దుకాణాలపై కేసులు నమోదు చేశామని మంత్రి అన్నారు. నిబంధనలు పాటించని వ్యాపార సంస్థలపై టీడీపీ హయాంలో కేవలం 21 కోట్ల రూపాయల జరిమానా విధిస్తే.. వైయస్ఆర్ సీపీ పాలనలో 40 కోట్ల రూపాయల ఫైన్ వేశామని కారుమూరి తెలిపారు. నిబంధనలు పాటించని వ్యాపార సంస్థలపై 1162కు పైగా కేసులు నమోదు చేసినట్లు

వివరాలు 2లో..

## సీఎం సమక్షంలో వైయస్ఆర్ సీపీలో చేరిన టీడీపీ మాజీ ఎమ్మెల్యే



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో విజయనగరం జిల్లా రాజాంకు చెందిన టీడీపీ మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, ఆయన తనయుడు డాక్టర్ తలే రాజేష్ వైయస్ఆర్ సీపీలో చేరారు. ఈ మేరకు వారికి సీఎం వైయస్ జగన్

వివరాలు 2లో..

## జస్టిస్ ఎన్వీ రమణకు అరుదైన గౌరవం

**సింగపూర్‌లోని అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రం ప్యానెల్‌లో సభ్యుడిగా నియామకం**

**తొలి నుంచీ మధ్యవర్తిత్వానికి సుప్రీంకోర్టు మాజీ సీజే జస్టిస్ రమణ పెద్దపీట**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ.. సింగపూర్ అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రం(ఎసఐఎంసీ)లోని అంతర్జాతీయ మధ్యవర్తుల ప్యానెల్ సభ్యుడిగా మంగళవారం నియమితులయ్యారు. 'సింగపూర్ కన్వెన్షన్ వీక్' కార్యక్రమంలో పాల్గొంటున్న జస్టిస్ ఎన్వీరమణకు.. ఎస్ఐఎంసీ చైర్‌పర్సన్ జార్జ్ లిమ్ ఈమేరకు నియామకపత్రాన్ని

వివరాలు 2లో..

## 200 రూపాయలు తగ్గనున్న గ్యాస్ సిలిండర్ ధర

**గ్యాస్ సిలిండర్ ధరను భారీగా తగ్గించిన కేంద్రం.. వారికైతే ఏకంగా రూ. 400 తగ్గింపు!**

**ఈ ఏడాది చివర్లో ఐదు రాష్ట్రాలకు ఎన్నికలు**

**సిలిండర్ పై రూ. 200 తగ్గించిన కేంద్ర**

**ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్ తీసుకున్న వారికి రూ. 400 తగ్గింపు**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఆకాశాన్నంటుతున్న వంట గ్యాస్ సిలిండర్ ధరలను కేంద్ర ప్రభుత్వ భారీగా తగ్గించింది. ఒక్కో సిలిండర్ పై రు. 200 తగ్గిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ సిలిం డర్ పొందిన వారికి కేంద్రం అదనంగా భారీ రాయితీని ప్రక టిం చింది. వీరికి మరో రూ. 200 తగ్గించింది. అంటే ఈ స్కీమ్ కింద ఉన్నవారికి ఒక్కో సిలిండర్ కు రూ. 400 తగ్గిందన్నమాట. రక్షా బంధన్ సందర్భంగా దేశంలోని మహిళలకు ప్రధాని మోదీ ఇస్తున్న బహుమతి ఇదని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. ఉజ్వల పథకం ద్వారా మరో 75 లక్షల మందికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్లను ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.

## నల్లగొండ సీటు త్యాగం చేస్తా..

- టిక్కెట్ల కేటాయింపుపై రేవంత్ రెడ్డి ఆ మాట చెప్పారు.. శ్రీ మంచి ఐడియా: కోమటిరెడ్డి
- బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి.. అవసరమైతే నల్గొండ వదిలేస్తానని వెల్లడి
- డిక్లరేషన్ హామీ నెరవేర్చకుంటే మా ప్రభుత్వానికి ఎదురు తిరుగుతామన్న ఎంపీ
- కేసీఆర్ తల నరుక్కున్న తర్వాత మా డిక్లరేషన్ గురించి మాట్లాడాలని సూచన



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ పార్టీ దళిత, గిరిజన డిక్లరేషన్‌పై బీఆర్ ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నా రని, తాము అధికారంలోకి వచ్చాక వాటిని నెరవేర్చని పక్షంలో మా ప్రభుత్వా నికే మేం ఎదురు తిరుగుతామని, ఎమ్మెల్యేల మంద రం రాజీనామా చేస్తామని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన

వివరాలు 2లో..

# నల్లగొండ సీటు త్యాగం చేస్తా..

- మొదటి పేజి తరువాయి
మీడియాతో మాట్లాడుతూ... తాము గతంలో కిరణ్ కుమార్ రెడ్డికే ఎదురు తిరిగామని, మేం ఇచ్చిన హామీలు నెరవేర్చని పక్షంలో సొంత ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. తాము కచ్చితంగా డిక్లరేషన్‌ను సక్సెస్ చేస్తామన్నారు. ఒక్కో ఎమ్మెల్యేకు 5గురు ఎస్కార్ట్‌లు ఉన్నారని, అనవసర ఖర్చులు తగ్గించుకుంటే హామీలు నెరవేర్చవచ్చునన్నారు. మా డిక్లరేషన్ గురించి మాట్లాడే ముందు కేసీఆర్ ఇచ్చిన హామీల గురించి ఆలోచించాలన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పాడని కానీ అలాంటి ఎన్నో హామీలు నెరవేర్చలేదని చెప్పారు. తల నరుక్కుంటాను కానీ మాట తప్పనని అన్నారని, మాట తప్పినందుకు కేసీఆర్ మొదట తల నరుక్కున్న తర్వాత తమ డిక్లరేషన్ గురించి మాట్లాడాలన్నారు. ఇప్పుడు ఆయన ఏమైనా మొండెంతో తిరుగుతున్నాడా? అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ లాగా కాకుండా అందరినీ కలుపుకొని తాము ముందుకు సాగుతామన్నారు.

**పార్టీ అభ్యర్థుల ప్రకటనపై కోమటిరెడ్డి**

జాబితాను ఇప్పుడే షార్ట్ లిస్ట్ చేయవద్దని తాను పీఈసీలో చెప్పానని కోమటిరెడ్డి అన్నారు. జాబితా త్వరలో పూర్తవుతుందన్నారు. మొదటి నుండి పార్టీలో ఉన్నవారికి, ప్రజల్లో ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించినట్లు చెప్పారు. పీఈసీ సభ్యులకు సమయం ఇచ్చి అన్ని అంశాలు తెలుసుకుంటామని, ఆ తర్వాతనే టిక్కెట్ కేటాయింపు ఉంటుందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చెప్పారని, ఇది మంచి ఐడియా అన్నారు. స్క్రీనింగ్ కమిటీ మెంబర్‌తో ప్రతి పీఈసీ సభ్యుడు మాట్లాడుతారన్నారు. పార్టీలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమనుకుంటే తాను నల్గొండను వదిలేస్తానని చెప్పారు.

# జస్టిస్ ఎన్వీ రమణకు అరుదైన గౌరవం

- మొదటి పేజి తరువాయి
అందజేశారు. సింగపూర్ న్యాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కన్వెన్షన్‌లో ఎస్ఐఎంసీ సహా 20 భాగస్వామ్య సంస్థలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జస్టిస్ రమణ.. టాటా, రిలయన్స్, మహీంద్రా, ఆదిత్య బిర్లా కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. మీడియేషన్‌ను పోత్సహించడంతోపాటు మద్దతు కూడగట్టేలా జస్టిస్ ఎన్వీ రమణ చొరవతో ప్రారంభించిన 'డిక్లరేషన్ ఆఫ్ ఇంటెంట్'పై ఆయా ఎంఎన్‌సీలు సంతకాలు చేశాయి. జస్టిస్ రమణ న్యాయమూర్తిగా ఉన్న సమయంలో కూడా ప్రత్యామ్నాయ వివాద పరిష్కార మార్గాలను అమితంగా ప్రోత్సహించేవారనే సంగతి తెలిసిందే. వివాదాలు తలెత్తినప్పుడు నేరుగా కోర్టులను ఆశ్రయించకుండా వాటిని పరిష్కరించుకునే దిశగా తొలుత మధ్యవర్తిత్వాన్నే ఎంచుకోవాలని ఆయన గట్టిగా చెప్పేవారు.

దీనివల్ల కోర్టుల్లో పెండింగ్ కేసుల సంఖ్య, కోర్టులపై భారం తగ్గుతాయని పేర్కొనేవారు. హైదరాబాద్‌లో 'ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ కమర్షియల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్' ఏర్పాటుకు సంబంధించి 2021 ఆగస్టులో జరిగిన "ట్రస్ట్ డీడ్ రిజిస్ట్రేషన్" కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు.. మధ్యవర్తిత్వమనేది భారతీయ సంస్కృతిలో భాగమని ఆయన వ్యాఖ్యానించారు. మహాభారతంలో కృష్ణుడు నెరపిన మధ్యవర్తిత్వం

ఫలించి ఉంటే కురుక్షేత్ర యుద్ధం జరిగి ఉండేదికాదని, కొన్ని లక్షల మంది ప్రాణాలు పోయేవి కాదని మరో సందర్భంలో వ్యాఖ్యానించారు. ఇలా చాలాసార్లు మధ్యవర్తిత్వ కేంద్రాల ప్రాముఖ్యం గురించి బలంగా చెప్పిన ఆయన.. ఎస్ఐఎంసీలోని ఇంటర్నేషనల్ మీడియేటర్ ప్యానెల్‌లో సభ్యుడుగా నియమితులు కావడం విశేషం. తెలుగువారందరికీ గర్వకారణం.

# నిరుద్యోగుల నిరసనపై లాఠీ!

- మొదటి పేజి తరువాయి
కామారెడ్డిలో కేసీఆర్‌పై వెయ్యి నామినేషన్లు వేస్తాం!

కామారెడ్డి: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డిలో పోటీ చేయనున్న సీఎం కేసీఆర్‌పై వెయ్యి నామినేషన్లు వేస్తామని డీఎస్సీ అభ్యర్థులు హెచ్చరించారు. హైదరాబాద్‌లోవిద్యాశాఖ కార్యాలయం ముట్టడి సందర్భంగా వారు ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి వందలాది మంది పసుపు రైతులు కేసీఆర్ కూతురు కవితపై నామినేషన్ వేసి ఎలా ఓడించారో.. అలాగే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డిలో కేసీఆర్‌పై తాము నామినేషన్ వేస్తామన్నారు.

# చెల్లని నాణాన్నిఎన్టీఆర్ పేరు మీద విడుదల చేశారు

- మొదటి పేజి తరువాయి
మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చెప్పారు.

2014, 2019 ఎన్నికల్లో టైమ్స్ నౌ చెప్పినట్లుగానే వైయస్ఆర్ సీపీకి సీట్లు వచ్చాయని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. టైమ్స్ నౌ సర్వే ఈసారి మాకు 24 ఎంపీ సీట్లు వస్తాయని చెప్పింది.. వచ్చే ఎన్నికల్లో వైయస్ఆర్ సీపీకి 165 సీట్లు ఖాయం అంటూ ఆయన జోస్యం చెప్పారు. ఇండియా టుడే సర్వే వెనుక ఎవరున్నారో అందరికీ తెలుసు.. సీఎం వైయస్ జగన్ కు వ్యతిరేక ఓటు లేదు.. టీడీపీ హయాంలో ఉచిత ఇసుక ఎవరికైనా అందేదా అని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ప్రశ్నించారు.

## జగనన్న మళ్లీ సీఎం కాబోతున్నారు



తిరుపతి: దొంగ ఓట్లపై చంద్రబాబు ఫిర్యాదు చేయడం హాస్యాస్పదంగా ఉందని మంత్రి ఉషాశ్రీ చరణ్ దుయ్యబట్టారు. చంద్రబాబు హయాంలోనే దొంగ ఓట్లు నమోదు చేశారు.. వాటితోనే ఆయన విజయం సాధించారంటూ ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామని భయంతో చంద్రబాబు ఫిర్యాదులు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. రాబోవు ఎన్నికల్లో మళ్లీ విజయం సాధించేది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీయే.. జగనన్న మళ్లీ సీఎం కాబోతున్నారు అనే నమ్మకాన్ని మంత్రి ఉషాశ్రీ చరణ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## సీఎం సమక్షంలో వైయస్ఆర్ సీపీలో చేరిన టీడీపీ మాజీ ఎమ్మెల్యే

- మొదటి పేజి తరువాయి
పార్టీ కండువాలు కప్పి వైయస్ఆర్ సీపీలోకి ఆహ్వానించారు. పాలకొండ నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున రెండు సార్లు గెలుపొందిన తలే భద్రయ్య (1985, 1994), ఏపీపీఎస్సీ సభ్యుడిగా ఆరేళ్ల పాటు పనిచేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, విజయనగరం జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు పాల్గొన్నారు.

# 14 ఏళ్లు సీఎంగా ఉండి చంద్రబాబు ఏపీకి చేసిందేమీ లేదు



**తిరుపతి:** 14 ఏళ్లు సీఎంగా ఉండి చంద్రబాబు ఏపీకి చేసిందేమీ లేదని మంత్రి మేరుగు నాగార్జున విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ..రాష్ట్రంలో 60 లక్షల దొంగ ఓట్లు చంద్రబాబు సృష్టించారు. అర్హత ఉన్న ఓట్లు ఉండాల్సిందే. కుప్పంలో చంద్రబాబు దొంగ ఓట్లతో గెలిచారని ధ్వజమెత్తారు. సీఎం వైయస్ జగన్ బాధ్యతల స్వీకరించిన తర్వాత ఒక సామాజిక విప్లవానికి తెర తీశారని, రాష్ట్రంలో ఎక్కడా కూడా అసమానతలు లేకుండా, అశ్రుత పక్షపాతం లేకుండా చేశారని కొనియాడారు. పేద ప్రజల గుండెచప్పుడుగా పరిపాలన జరుగుతోందన్నారు. మును పెన్నడ లేనివిధంగా ఒక లక్ష 50 వేల కోట్ల రూపాయలు డిబిటి రూపేనా సీఎం జగన్ అందించారన్నారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ప్రజలకు ఒక మంచి పని చేయలేదన్నారు.. ప్రజలను మోసం చేసేందుకు ఏమార్చేందుకు చంద్రబాబు తిరుగుతున్నారని మండిపడ్డారు. కరోనా సమయంలో రాష్ట్రాన్ని వదిలి వెళ్ళిపోయిన చంద్రబాబు.. మళ్ళీ రాష్ట్రంలో రాజకీయాలు చేసేందుకు వస్తున్నారని మంత్రి దుయ్యబట్టారు.

# ఎన్టీఆర్ రూ.100 నాణెంపై ఏదో అనుకుంటే ఇంకేదో అయ్యింది: విజయసాయిరెడ్డి

**రూ.100 నాణెం పూజకు పనికిరాని పువ్వుగా మిగిలిపోనుందన్న వైసీపీ ఎంపీ**

**మింట్‌లో అచ్చువేసే 12 వేల నాణేలను హెరిటేజ్‌తో కొనిపిస్తారా? అని ప్రశ్న**

ఎన్టీఆర్‌ను చెల్లని కాయిన్ చేసినట్లేగా అన్న విజయసాయిరెడ్డి స్వర్గీయ నందమూరి తారకరామారావు స్మారకార్థం విడుదలైన రూ.100 నాణెం పూజకు పనికిరాని పువ్వుగా మిగిలిపోనుందని, మహానుభావుడు ఎన్టీఆర్‌ను చెల్లని కాయిన్ చేసినట్లుగా ఉందని వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ట్వీట్ చేశారు. ఎన్టీఆర్ స్మారక రూ.100 నాణెం... మిగతా కాయిన్స్, కరెన్సీలాగా మార్కెట్ చలామణిలో ఉండదని తెలిపారు. దాని విలువను కూడా కేంద్ర ఆర్థిక శాఖ రూ.4,160గా నిర్ణయించిందన్నారు. కానీ చంద్రబాబు బృందం చేసిన హడావుడి అంతా ఇంతా కాదన్నారు. మింట్‌లో అచ్చు వేసే 12 వేల నాణాలను చంద్రబాబు హెరిటేజ్‌తో కొనిపిస్తారేమోనని ఎద్దేవా చేశారు. పురందేశ్వరిని ప్రస్తావిస్తూ... చిన్నమ్మా... అంటూ మరో ట్వీట్ చేశారు. ఏదో అనుకుంటే ఇంకేదో అయ్యింది ఏంటమ్మా? భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేస్తూనే ఆయన ఆత్మను క్షోభకు గురిచేశారు కదా అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ రూ.100 స్మారక నాణెం కొనుగోలు ధర రూ.4,160గా నిర్ణయించారని, నాణెం తయారీకి 50 శాతం వెండి, 40 శాతం రాగి, 5 శాతం నికెల్, 5 శాతం జింక్ లోహాలు కలుస్తున్నాయని, కానీ ఇంతచేస్తే ఈ నాణెం చెలాణి కోసం కాదని, సేకరణ కోసం మాత్రమే అంటున్నారని పేర్కొన్నారు. అంటే ఆ మహానుభావుడు ఎన్టీఆర్‌ని చంద్రబాబు చెల్లని కాయిన్ చేసినట్టేగా అని పేర్కొన్నారు.

## తెలంగాణ రైతులకు, ప్రజలకు చేదు వార్త.. సెప్టెంబర్ లోనూ వర్షాలు కష్టమేనట!

అంచనా వేసిన వాతావరణ శాఖ

**1972 తర్వాత ఆగస్టు నెలలో అత్యల్ప వర్షపాతం నమోదు**

ఎల్‌నినో ప్రభావమే కారణం అంటున్న నిపుణులు



**హైదరాబాద్** : తెలంగాణలో ఆలస్యంగా వచ్చిన వర్షాలు కొన్ని రోజులకే ముఖం చాటేశాయి. వర్షాకాలంలోనూ పగటి పూట ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. 1972 తర్వాత ఆగస్టు నెలలో రాష్ట్రంలో ఈసారే అత్యల్పంగా వర్షపాతం నమోదైంది. ఈ నెలలో కేవలం 74.4 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. ఇది సాధారణం కంటే 60 శాతం తక్కువ కావడం గమనార్హం. కనీసం వచ్చే నెలలో అయినా మంచి వర్షాలు కురుస్తాయని ఆశిస్తున్న రైతులకు వాతావరణ శాఖ చేదు వార్త చెప్పింది. వచ్చే నెలలోనూ వర్షాభావ పరిస్థితులు ఉంటాయని అంచనా వేస్తోంది.

దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత ఈ ఏడాది రుతుపవనాలు అత్యంత బలహీనంగా మారాయి. ఎల్‌నినో ప్రభావం కారణంగా సెప్టెంబర్‌లోనూ వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం లేదని తెలిపింది. వాస్తవానికి ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా వచ్చాయి. దీంతో దేశంలో ఈ ఏడాది జూన్‌లో లోటు వర్షాపాతం ఏర్పడింది. ఆ తర్వాత రుతుపవనాలు చురుగ్గా మారడంతో దేశవ్యాప్తంగా మంచి వర్షాపాతం నమోదైంది. కానీ, తెలంగాణలో ఇందుకు భిన్నమైన పరిస్థితులు ఏర్పడటం ఆందోళన కలిగిస్తోంది.

## కడియం శ్రీహరి ఒక గుంటనక్క: మంద కృష్ణ మాదిగ

**స్టేషన్ ఘన్ పూర్ టికెట్ ను కడియం శ్రీహరికి కేటాయించిన కేసీఆర్**

**రాజయ్యకు టికెట్ రాకపోవడానికి శ్రీహరి కారణమన్న మంద కృష్ణ**

**మాదిగ టికెట్ ను మరో మాదిగకే ఇవ్వాలని డిమాండ్**



**హైదరాబాద్** : బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కడియం శ్రీహరిపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ సంచలన వ్యాఖ్యలు చేశారు. స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ టికెట్ ను కడియం శ్రీహరికి ముఖ్యమంత్రి కేసీఆర్ కేటియించడంపై ఆయన మండిపడ్డారు. కడియం శ్రీహరి ఒక గుంటనక్క అని అన్నారు. గతంలో రాజయ్యకు డిప్యూటీ సీఎం పదవి పోవడానికి కడియం శ్రీహరి కారణమని, ఇప్పుడు ఆయనకు టికెట్ రాకపోవడానికి కూడా ఆయనే కారణమని అన్నారు. మాదిగ టికెట్ ను మాదిగకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాదిగ అయిన రాజయ్యకు టికెట్ ఇవ్వకపోతే... ఆ టికెట్ ను మరో మాదిగకే ఇవ్వాలని అన్నారు. కడియం శ్రీహరికి బీఫామ్ ఎలా వస్తుందో తాను చూస్తానని సవాల్ విసిరారు.

## ఎన్టీఆర్ బొమ్మతో ఉన్న రూ.100 నాణేల కోసం హైదరాబాద్ మింట్ వద్ద బారులు తీరిన జనం

ఎన్టీఆర్ కు విశిష్ట గుర్తింపు

మహనీయుడి పేరిట ప్రత్యేకంగా రూ.100 నాణెం

నిన్న ఢిల్లీలో నాణెం ఆవిష్కరణ

ఎన్టీఆర్ బొమ్మతో ఉన్న నాణేలకు భారీ డిమాండ్



**హైదరాబాద్** : విశ్వ విఖ్యాత నటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతి వేళ ఆయన స్మారకార్థం కేంద్ర ప్రభుత్వం రూ.100 నాణేలను ముద్రించడం తెలిసిందే. నిన్న ఈ అపురూప నాణేల ఆవిష్కరణ ఢిల్లీలో జరిగింది.

ఈ నాణెం ఒక్కొక్కటి గరిష్ఠంగా రూ.4 వేల పైచిలుకు ధరకు మింట్ కాంపౌండ్లలో విక్రయిస్తున్నారు. ఎన్టీఆర్ బొమ్మతో ఉన్న నాణేలను తొలి విడతలో 12 వేలు ముద్రించినట్టు తెలుస్తోంది. అయితే, ఈ నాణేలు అందుబాటులోకి వచ్చిన తొలిరోజే భారీ డిమాండ్ నెలకొంది. హైదరాబాదు మింట్ కాంపౌండ్ వద్ద ఎన్టీఆర్ నాణేల కోసం జనాలు బారులు తీరారు. తమ వంతు వచ్చే వరకు ప్రజలు ఓపిగ్గా నిలుచుని ఎన్టీఆర్ నాణేలు సొంతం చేసుకుని మురిసిపోతున్నారు. మహనీయుడి పేరిట విడుదల చేసిన నాణేలకు ఈ స్థాయిలో స్పందన ఉండడంతో, కేంద్ర ప్రభుత్వం మలి విడత నాణేల ముద్రణ ప్రారంభించినట్టు తెలుస్తోంది.

## వేద స్కూల్లో తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు




**శుభ తెలంగాణ : పల్నాడు ఇంఛార్జ్ ఆగస్టు 30 :**చిలకలూరిపేట వేద స్కూల్లో తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రార్థనాగీతంతో మొదలై "మా తెలుగు తల్లికి మల్లెపూదండ "అనే పాటతో ప్రారంభమైంది .ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు శ్రావ్యముగా ఆలపించిన శతక పద్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో తెలుగు హెచ్ఓడి వేదాంతం పార్థసారథి తెలుగు భాష గొప్పతనాన్ని గూర్చి తెలుపుతూ తెలుగు కవులైన నన్నయ తిక్కన ఎర్రన పెద్దన్న వంటి మహాకవుల గురించి తెలియజేస్తూ వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి ప్రతి సంవత్సరం ఆగస్టు 29 నాడు తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నాం. గిడుగు రామ్మూర్తి పంతులు సంఘసంస్కర్తగా సాహితీవేత్తగా చిరస్మరణీయులు భాషకు వన్నెతెచ్చిన రామ్మూర్తి రావు సాహెబ్ కైజర్- ఇ-హింద్ సువర్ణ పథకాన్ని బ్రిటిష్ ప్రభుత్వంచే అందుకున్నారు అలాగే జాతీయ క్రీడా దినోత్సవం లో భాగంగా ధ్యాన్చంద్ జయంతి ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు వివిధ ఆటలు పోటీలు నిర్వహించి ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీగిరి పెర్సీ స్వరూప విద్యార్థులందరిని ప్రత్యేకంగా అభినందించారు అలాగే అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్య దీప్తి గారు తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేస్తూ మాతృభాష లేనిచో ఇతర భాషలలో రాణించలేము అందుకే "ఇంట గెలిచి రచ్చ గెలవాలి" అనే సామెత మనకు తెలిసినదే రామ్మూర్తి యొక్క సేవ నిరూపమానమైనది అలాగే క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని సంతోషాన్ని కలిగిస్తుంది జాతీయ హాకీ క్రీడాకారుడైన ధ్యాన్ చంద్ క్రీడా స్ఫూర్తి, క్రీడాకారులకు అవసరం అన్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డి.వాణి, పాఠశాల ఆపరేషన్ హెడ్ జోసఫ్, జె. శ్రీనివాసరావు, ఇంచార్జ్ టీనా, వ్యాయామ ఉపాధ్యాయులు పి. మనోహర్ పాల్గొన్నారు.

## కనిగిరి నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించిన పీసీసీ సభ్యులు పిల్లి వెంకటేశ్వర రెడ్డి మరియు సమన్వయ కమిటీ సభ్యులు వేల్పుల రాజశేఖర్



**శుభ తెలంగాణ : కనిగిరి ఆగస్ట్29:** మంగళవారం కనిగిరి నియోజకవర్గానికి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా కనిగిరి కి విచ్చేయగా కనిగిరి నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశానికి సమన్వయ కమిటీ సభ్యులు వేల్పుల రాజశేఖర్ మరియు పీసీసీ సభ్యులు పిల్లి వెంకటేశ్వర రెడ్డి ఇరువురి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కనిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు జిల్లా అధ్యక్షులు దిశా నిర్దేశం చేయడం జరిగింది . ఇందులో భాగంగా మండలాల వారీగా సమన్వయ కమిటీ సభ్యులను కేటాయించి ఆయా మండలాల్లో తిరిగి నాయకత్వాన్ని బలోపేతం చేయవలసిందిగా మండల అధ్యక్షులు ఎంపిక మరియు మండల కమిటీలతో పాటు బూత్ కమిటీలను బూతులు వారీగా పనిచేయవలసిందిగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించడం జరిగింది అంతేకాకుండా ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా గుండెకాయ లాంటిదని కచ్చితంగా ఇచ్చేది తెచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని జిల్లాలోని సమస్యలను నియోజకవర్గ స్థాయి సమస్యలను గురించి ప్రస్తావించారు వైసీపీ పాలనను దుయ్యబడుతూ ఇసుకను బంగారం మాదిరిగా అమ్ముకుంటున్నారని మద్యాన్ని మాఫియాగా తయారు చేసుకున్నారని వైసీపీ నాయకులు భూ ఆక్రమణలను చేసుకుంటూ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని విమర్శించారు అంతేకాకుండా దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద మధ్యతరగతి ప్రజలు బ్రతకగలరని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రసూల్, జిల్లా అధ్యక్షులు ఉంగరాల శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు సుబ్బారెడ్డి, కనిగిరి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు మహబూబ్ బాషా, ఈదర వెంకటరెడ్డి, సంగటి మల్లికార్జున రెడ్డి, కదిరి భవాని, కనిగిరి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెలుతుర్ల శ్రీనివాసులు రెడ్డి కార్యకర్తలైన ఎస్ కే యం పీరా, తాని గుండాల తిరుపతి రెడ్డి మరియు పార్టీ అభిమానులు శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అన్ లోడ్ పై ఆంక్షలు:సిఐ శివ రామ కృష్ణ

**శుభ తెలంగాణ : కనిగిరి ఆగస్ట్29:**లోడ్ లారీలు కనిగిరి పట్టణంలోపల ఉదయం 6.00 గంటల నుండి రాత్రి 9.00 గంటల లోపల అన్లోడ్ చేయడానికి అనుమతి లేదు. ట్రాక్ ఆటోలు, ట్రాలీ ఆటోలు ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు మరియు సాయంత్రం 4.00 గంటల నుండి 8.00 గంటల వరకు పట్టణంలో అన్లోడ్ చేయడానికి వీలు లేదు. ఉల్లంఘించిన యెడల సదరు వాహన డ్రైవర్లపై, సరుకు యజమానులపై కేసులు నమోదు చేయబడుతుంది.అలాగే కర్రలలోడ్ ట్రాక్టర్లు, పొగాకు లోడ్ ట్రాక్టర్లు, గ్రానైట్ లారీలకు చెప్పల్ బజారు నుండి గార్లపేట రోడ్ కు మరియు గార్లపేట రోడ్ నుండి చెప్పల్ బజారు వైపు ఉదయం 6.00 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు అనుమతి లేదు. అట్టి వాహనాలు శంఖవరం నుండి గార్లపేట రోడ్ ను ఉపయోగించుకోవలయును. ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు అట్టి వాహనాలు సీజ్ చేయబడును.అని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కనిగిరి శివ రామ కృష్ణ తెలిపారు

# భారతీయ జనతాపార్టీ ఓ.బీ.సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ జిల్లా,మండల అధ్యక్షులు సమావేశంలో పాల్గొన్న నేతలు.






- రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది:-ఈటెల రాజేంద్ర.
- ఈ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలే ఓటు ద్వారా బుద్ధి చెప్పాలి.
- రాష్టంలో బి.సి.బిడ్డలకు అన్యాయం జరుగుతుంది:- తల్లోజు ఆచారి.
- బిసిలకు ,ఎస్సీలకు సబ్ ప్లాన్ అమలు చేయాలి.
- మధ్యంలో, భూ కబ్జాల్లో,లిక్కర్ స్కాం లలో,ప్రభుత్వ నెంబర్ వన్.

**శుభ తెలంగాణ :**భారతీయ జనతాపార్టీ ఓ.బీ.సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ జిల్లా,మండల అధ్యక్షులు సమావేశాన్ని మంగళవారం నాడు కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఏ.యం.ఆర్.గార్డెన్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.జె.పి ఓ.బీ.సీ మొర్చా జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు డా"లక్ష్మణ్.బి.జె.పి ఎన్నికల కమిటీ చైర్మన్.హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్. మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్.మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్లు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నుండి దేశం గర్వించ దగ్గ స్థాయి కి వెళ్ళిన బిసి బిడ్డ నరేంద్ర మోడీ అని అన్నారు.బిసిలకు ,ఎస్సీలకు సబ్ ప్లాన్ అమలు చేసి వారి జీవితంలో వెలుగులు నింపాలని మొట్ట మొదట ప్రతిపాదన పెట్టింది బిజెపి పార్టీ అని కొనియాడారు.బిసి లకు న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బి అర్ ఎస్ పార్టీ వారి అభివృద్ధి ని గాలికి వదిలేసింది అని మండిపడ్డారు.అన్నిట్లో నెంబర్ వన్ రాష్ట్రం తెలంగాణ...అని చెప్పే కేసీఆర్ కు నంబర్ వన్ అంటే మధ్యంలో, భూ కబ్జాల్లో,లిక్కర్ స్కాం లలో,ప్రభుత్వ భూములు కొల్లగొట్టడం లో,ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేయడంలో నెంబర్ వన్ అని మరోసారి గుర్తుచేశారు.రాష్ట్రంలో సబ్ ప్లాన్ చట్టం అమలు చేయాలని చెప్పినా...సబ్ ప్లాన్ చట్టాన్ని చట్ట బండలు చేసి, బిసి బందు పేరిట కొంత మందికి మాత్రమే ఇవ్వడం చాలా దారుణం అని,అన్ని కులాలు,వర్గాలు అభివృద్ధి చెందేలా అందరికీ బి.సి బందు వర్తించేలా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందనీ తెలిపారు.మోసపూరిత మాటలతో కుటుంబ పరిపాలన చేస్తున్న కెసిఆర్ కుటుంబానికి ప్రజలే రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్తారని కార్యకర్తలు కంకణ బద్ధులై ఉన్నారని వారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్.జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి.రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి.సీనియర్ నాయకుడు కొంపల్లి మోహన్ రెడ్డి.జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి.ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్. అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, కొంపల్లి బీజేపీ ఫ్లోర్ లీడర్ రాజిరెడ్డి, ఓబిసి మోర్చా నాయకులు జేకే శేఖర్ యాదవ్, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి.పత్తి రఘుపతి, గార్గే శ్రీనివాస్, భానుచందర్, సతీష్ సాగర్, స్థానిక నాయకులు శివాజీరాజా, సరితా రావ్ తదితరులు పాల్గొన్నారు

## రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి గారిని కలిసిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

**శుభ తెలంగాణ :**కనిగిరి **ఆగస్ట్29:**ప్రకాశం,నెల్లూరు,కడప జిల్లాల వైసీపీ రీజినల్ కో ఆర్డినేటర్ గా నియమితులైన సందర్భంగా రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి గారిని మంగళవారం తాడేపల్లి లోని ఆయన నివాసంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకులు కదిరి బాబురావు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంధర్భంగా పూల బోకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఘనంగా రెయిన్బో హైస్కూల్ లో తెలుగు భాషా క్రీడా దినోత్సవ వేడుకలు




**శుభ తెలంగాణ : యర్రగొండపాలెం ఇంఛార్జి ఆగస్ట్ 29:** తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెంలో స్థానిక రెయిన్బో హైస్కూల్ లో కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యర్రగొండపాలెం ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుండాలని దానితోపాటు వారి తల్లిదండ్రులకు స్కూల్ కు మంచి పేరు తేవాలని సూచించారు. గిడుగు రామమూర్తి తెలుగు భాషకు చేసిన కృషిని కొనియాడారు.తెలుగు భాష గొప్పతనం గురించి విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వార చక్కగా వివరించారు.పోటీలలో గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ దొంత కిషోర్ గౌడ్, ప్రిన్సిపల్ దొంత నిఖిల కిరణ్ గౌడ్ స్కూల్ టీచర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలోని మౌలిక వసతులు

- ఎపిక్ కార్డుల జారీలో సత్వర చర్యలు చేపట్టండి
- సూర్యాపేట జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ వెంకట్రావ్

**శుభ తెలంగాణ :**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వచ్చే సార్వత్రిక ఎన్నికల నిర్వహణ సందర్భంగా చేపట్టే వివిధ అంశాలపై నియోజక వర్గాల పరిధిలో పనిచేయుచున్న ఎన్నికల అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ యస్. వెంకట్రావు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా యస్.పి రాజేంద్ర ప్రసాద్, అదనపు కలెక్టర్లు సి.హెచ్ ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి లతో కలసి ఆర్.డి.ఓ లు, నియోజక వర్గాల తహాశీల్దార్ల తో ఎన్నికల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ తదుపరి పెరిగిన నూతన పోలింగ్ కేంద్రాలకు సంబంధించి క్రిటికల్ , వల్నేరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై సమీక్షించారు. ఈ నెల 26,27 తేదీలలో జరిగిన నిర్వహించిన స్పెషల్ కాంపెయిన్ పై అందిన ఓటర్ దరఖాస్తుల స్వీకరణ, అభ్యంతరాల పై విచారణ జరిపి సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే విఐ పి ల నమోదు వివరాలపై చర్చించారు. నాలుగు నియోజక వర్గాలలో 18 సంవత్సరాలు నిండిన యువత యొక్క ఓటర్ నమోదు ను పరిశీలించారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు తరుచుగా నిర్వహించాలని సూచించారు. ఎన్ ఆర్ జి సరే ఫోల్డర్లలో వచ్చే ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని అలాగే నూతన బూత్ లెవల్ అధికారుల నియామకం పై చర్చించారు . ఎపిక్ కార్డుల ప్రింటింగ్ సత్వరమే పూర్తి అయ్యేలా చూడాలని ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ లు కోదాడ సి.హెచ్ సూర్యనారాయణ, హుజూర్ నగర్ ఎన్. జగదీశ్వర్ రెడ్డి, సూర్యాపేట వీర బ్రహ్మ చారి, తహశీల్దార్లు మహేందర్ రెడ్డి, సాయా గౌడ్, పి. శ్యామ్ సుందర్ రెడ్డి, యాదగిరి రెడ్డి. ఎయస్పీ నాగేశ్వరరావు, డి.ఎస్.పి నాగభూషణం, రవికుమార్, పోలీస్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నిషేధిత ప్లాస్టిక్ ను విక్రయిస్తున్న దుకాణాలలో జరిమానా విధిస్తున్న మున్సిపల్ అధికారులు.

- దుకాణాదారులు వస్త్ర సంచులను ప్రోత్సహించాలి.
- కమిషనర్ పి సరస్వతి.



**శుభ తెలంగాణ : ఆగస్ట్ 29 (తొర్రూర్ డివిజన్ :**ప్లాస్టిక్ పై సమరం సాగించాలని సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను నిషేధించాలని కమిషనర్ సరస్వతి అన్నారు. మంగళవారం నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు అమ్ముతున్న దుకాణాలలో సోదాలు నిర్వహించారు వారికి సుమారుగా 1500 రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జులై ఒకటో తారీకు 2022 నుండి సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వస్తువులు ఉత్పత్తులపై కేంద్రం నిషేధించిన విషయం తెలిసిందే భారత ప్రభుత్వ పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల ప్రకారం 120 మైక్రాన్స్ కన్న తక్కువ మందంగల ప్లాస్టిక్ కవర్లు బ్యాగులు గ్లాసులు ప్లేట్లు. ఇయర్ బర్డ్స్. వాడిన నిలువచేసిన దిగుమతి చేసుకున్న.పంపిణీ చేసిన రూపాయలు వెయ్యి నుండి 25 వేల రూపాయల వరకు జరిమానాలు విధించి వారి షాపు లైసెన్సులు రద్దు చేయబడతాయని అన్నారు. ఇక నుండి ముమ్మరంగా తనిఖీలు చేపట్టనున్నామని. ప్లాస్టిక్ రహిత సమాజం గా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని దీనికి ప్రతి ఒక్కరు పట్టణ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. దుకాణదారులు తమ లైసెన్స్ ఫీజులను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని అన్నారు. చేసు కొనని ఎడల వారి దుకాణం సీజ్ చేయబడుతుందని అన్నారు. దుకాణ యజమానులు తడి పొడి చెత్తను వేరు చేసి తమ సొంత డబ్బాలను దుకాణం ముందు ఏర్పాటు చేసుకోవాలన్నారు. షాపునకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందజేయాలని ఈ నియమాలను ఉల్లంఘించిన వారికి రూపాయలు వెయ్యి నుండి పదివేల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో . హెల్త్ అసిస్టెంట్ రాజు. శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ బిల్ కలెక్టర్ వెంకన్న. జవాన్ వెంకన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయపురి కాలనీ ఫేస్ - 1 డ్రైనేజీ పనుల పరిశీలించిన : కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..

**ఎల్బీనగర్, ఆగస్ట్ 29 శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గం బి యన్ రెడ్డి నగర్ డివిజన్ విజయపురి కాలనీ ఫేస్ 1 లో డ్రైనేజీ పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, వాటర్ వర్క్స్ డిజిఎం రాజగోపాల్, మేనేజర్ భవ్య రెడ్డి లతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. నాణ్యతతో కూడిన పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయపురి కాలనీ అధ్యక్షులు వెంకట రెడ్డి, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి సాయిరాం, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కామేష్, పవన్ రెడ్డి,అనిరుద్, గోపాల్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం రాష్ట్ర రైతాంగ వికాస సోపానానికి ధర్పణం......

- మంత్రి ఎర్రబెల్లి
- పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణంతో రాష్ట్ర పామాయిల్ సాగు రైతాంగానికి మహర్దశ సంతరించుకోనున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.
- తొర్రూరు మండలంలోని పోలేపల్లి గ్రామంలో 2 కోట్ల రూపాయలతో 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేసి, హరిపిరాలలోని ఆయిల్ ఫామ్ నర్సరీలో నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు

**శుభ తెలంగాణ : ఆగస్ట్ 29 తొర్రూర్ డివిజన్** :మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ డివిజన్లోని గోపలగిరి చర్లపాలెం హరిపిరాల కూడలిలో 45 ఎకరాల భూమిలో రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫీడ్ సంస్థ ఆధ్వర్యంలో 200 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ కి ఆయిల్ ఫెడ్ సంస్థ చైర్మన్, ఎంపీ ఎమ్మెల్యే కలెక్టర్లతో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శంకుస్థాపన చేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పైసల ఉత్పత్తి చేసే అధిక దిగుబడి లాభదాయక పంటగా పామాయిల్ సాగు విస్తరిస్తుందని, శ్రమ తక్కువ ఫలితం ఎక్కువగా ఉంటుందని, 85ఎకరాల స్థలంలో నర్సరీని ఫ్యాక్టరీని నిర్మించుకోవడం ప్రాంత రైతులకు శుభప్రదమని, రవాణా చార్జీలతో సహా వ్యవసాయ క్షేత్రం నుండి ఫ్యాక్టరీ వరకు ప్రభుత్వం చెల్లిస్తుందని, ఎస్సీ ఎస్టీలకు 100% సబ్సిడీ ఉంటుందని, ఇతరులకు 90 శాతం సబ్సిడీతో అందిస్తున్నట్లు,3 సంవత్సరాలలో పంట చేతికి వస్తుందని, జిల్లాలో 7000 ఎకరాలలో పామాయిల్ మొక్కలు నాటినప్పటికీ, 8 మొక్కలు 12వేల ఎకరాలకు సరిపడేవి హరిపిరాల నర్సరీలో ఉన్నాయని, 70.25% రికవరీ రైతు వాట వర్తిస్తుందని,51 వేల రూపాయల రాయిని అందిస్తుందని,30 ఎకరాలలో జిల్లాలో సాగు చేయడాని అనుకూలంగా ఉందని, తేమ శాతం ఉంటే సరిపోతుందని, 1 ఎకరానికి 6 టన్నుల వరకు బంట్స్ వస్తున్నాయని, 1టన్నుకు 14 వేల నుండి 16 రూపాయలు పలుకుతుందని, కరోనా సమయంలో 26 వేలకు పైచిలుకు టన్నుకు వచ్చాయని, పంచ భూతాలు ప్రకృతి ఉంచకపోయినప్పటికీ రైతులను వ్యవసాయ రంగాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ కెసిఆర్ పెద్దపీట వేస్తున్నారని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, నోటిఫైడ్ ఏరియా గా గుర్తిస్తూ టీఎస్ ఆయిల్ ఫెడ్ సంస్థను ఫ్యాక్టరీ జోన్ గా కేటాయించడం జరిగిందని, ఉమ్మడి జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాలు, నియోజకవర్గాలు పంటను ఈ ఫ్యాక్టరీ కి తరలించే అవకాశం ఉందని 1000కి పైగా ఇందులో ఉద్యోగ అవకాశాలు భూమి కోల్పోయిన వారికి అందజేయాలనే సంకల్పంతో ఉన్నామని, 70 లక్షల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణానికి టెండర్లు పూర్తి అయినవని ఫ్యాక్టరీ పనులను వెంటనే ప్రారంభించనున్నట్లు, రాష్ట్రంలో 4 మాత్రమే ప్రభుత్వ ఆయిల్ ఫాం ఫ్యాక్టరీలు ఉన్నాయని ఈ ప్రాంతంలో నిర్మించుకోవడం అభివృద్ధికి సూచికని మంత్రి తెలిపారు.

రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఏకైక రాష్ట్ర అది మన ముఖ్యమంత్రి అని రైతుబంధుతో ప్రతి సంవత్సరానికి 10,000 రూపాయలు ఎదురు పెట్టుబడి సహాయం అందిస్తూ, 75 వేల కోట్లు ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో వెయ్యనైనదని, 24 గంటల నాణ్యమైన కరెంటును అందిస్తున్నారని 5%ఫ్రూ% 1 మోటారుకు1లక్ష10 వేల రూపాయలు సంవత్సరానికి ఎలక్ట్రీషియన్ బోర్డుకు చెల్లిస్తున్నారని,10 కోట్ల రూపాయలు ఇప్పటికీ చెల్లించిన అయినదని, రైతు బీమా తో కుటుంబ పెద్దలు కోల్పోయిన ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయలు బీమా వర్తింప చేయడం జరుగుతుందని, లక్ష మేరకు పంట రుణమాఫీ చేస్తూ మాట నిలుపుకున్నారని, కెసిఆర్ ను కాపాడుకుంటేనే ప్రతి కుటుంబానికి లాభం చేకూరునని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యాఖ్యానించారు.

జిల్లా సాంస్కృతిక శాఖ కళాకారులు సంక్షేమ పథకాలపై ఆలపించిన గీతాలు ఎంతో అలరించాయని, కళాకారులను అభినందిస్తూ పి ఆర్ సి వర్తింపజేసిన కెసిఆర్ ప్రభుత్వానికి నిబద్ధతతో పనిచేయాలని టి ఎస్ ఎస్ కళాకారులు ఏర్పాటు చేసిన చిత్రపటానికి మంత్రి ఎంపీ ఎమ్మెల్యేలు పాలాభిషేకం చేయనైనది.

ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫిట్ సంస్థ చైర్మన్ రామకృష్ణారెడ్డి , ఆయిల్ ఫెడ్ సురేందర్ ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, కలెక్టర్ కె శశాంక, డిహెచ్ఎస్ఓ సూర్యనారాయణ డీఏవో చత్రునాయక్, ఎంపీపీలు చిన్న అంజయ్య, ఈదురి రాజేశ్వరి, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, రామ సహాయం కిషోర్ రెడ్డి, డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.









# అవకాశం ఇస్తే పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా.

- కార్యకర్తలను సమన్వయ పరిచి నాయకత్వాన్ని బలపరచాలి.
- ఎన్నారై సెల్ కన్వీనర్ యెర్రంరెడ్డి తిరుపతిరెడ్డి



**శుభ తెలంగాణ :ఆగస్ట్ 29 (తొర్రూర్ డివిజన్ :** పాలకుర్తి ప్రాంత ప్రజలు అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని టిపిసిసి ఎన్నారై కన్వీనర్ ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో మంగళవారం రోజున టీపీసీసీ ఎన్ఆర్ఐ కన్వినరు ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం,తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మా కుటుంబం రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం అని గ్రామీణ ప్రాంత పేద ప్రజల బాగోగులు తెలిసినవాడిగా పాలకుర్తి నియోజకవర్గం ముందు వరుసలో ఉంటానని అధిష్టానం నిర్ణయం మేరకు మాత్రమే నేను నియోజకవర్గంలోని అన్ని మండలాల వారీగా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని సెప్టెంబర్ మూడవ తారీఖున పిసిసి ఎన్నికల పరిశీలకులు నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా పాలకుర్తి ప్రాంత ంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని తమ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కి మద్దతు తెలపాలని తెలియజేశారు. పాలకుర్తి నియోజకవర్గం లో టీపీసీసీ నిర్ణయం మేరకు ఎవరికి సీటు కేటాయించిన తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని కొంతమంది కాంగ్రెస్ పార్టీలోని కోవర్టులుగా పనిచేసే వారు నాపై దుష్ప్రచారం చేస్తున్నారని ఇది పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు విరుద్ధంగా ఉందని ఆయన తెలిపారు ప్రజాస్వామ్య ప్రజాస్వామ్య పరిపాలనలో ఎన్నికల బరిలో నిలిచేందుకు పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థిగా నేను ఉండడం సంతోషంగా ఉందని తెలిపారు. నేను స్థానికున్ని అని భారతీయ పౌరసత్వం కలిగిన వ్యక్తినని కొందరు నాపై లేనిపోని దుష్ప్రచారాలు చేయడం సరికాదన్నారు. మహబూబాబాద్ జిల్లా కు చెందిన వాడిని గత సంవత్సరం నుండి అధిష్టానం పిలుపుమేరకు పనిచేస్తున్నానని సమన్వయం చేసే చేతకాక హనుమాండ్ల ఝాన్సీ వర్గం పనికట్టుకొని భవనం లోపలికి చొచ్చుకొని పోయి ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సేవలో నేను ఎప్పటి నుండో ఉన్న, సోషల్ మీడియా వేదికగా ఎన్నోసార్లు ప్రజల ముందుకు వచ్చిన నేను టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు నేను పాలకుర్తి నియోజకవర్గంలో తీరుతున్న,కొంతమంది ప్రముఖులను కలుస్తున్న పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నా అంతేకాని నేనే అభ్యర్థిని, నాకే టికెట్ వచ్చింది అని కాని ఎప్పుడు ఎక్కడ చెప్పలేదు అని, అధిష్టానం ఎవరికిస్తే వాళ్ళే అభ్యర్థిగా ఉంటారు. కానీ నేను మీడియా సమావేశంలో ఉండగా ఝాన్సీకి సంబంధించిన కార్యకర్తలు దౌర్జన్యానికి రావడం,నన్ను మాటలు అనడం సరియింది కాదు అని,ఝాన్సి భాగోతం బయట పెట్టాలా?దయాకర్ రావు చరిత్ర చెప్పాలా అంటూ తొర్రూరు లోని విశ్రాంతి భవన్లో ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రదీప్ రెడ్డి, పాలకుర్తి మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ ఆగస్టు 29 శుభ తెలంగాణ** :యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం లో హైవే రోడ్డును బరాబర్ శోభారాణి రోడ్ క్రాస్ చేస్తుండగా టు వీలర్ వెహికల్ అతివేగంతో ఢీ కొట్టడం జరిగింది హాస్పిటల్ తీసుకు వెళ్తుంటే మరణించడం జరిగింది బరాబర్ శోభారాణి కుటుంబానికి 10,000/- రూపాయలు ఆర్థిక సాయం భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ వారికి సానుభూతిని తెలియజేస్తూ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ యూత్ కాంగ్రెస్ నాయకులు కట్ట వినోద్. గడ్డం రాజు. దారా విజయ్. కట్ట అనిల్. కట్ట శివ యశ్వంత్ సాయి చరణ్ సందీప్ పవన్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపురం గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**శుభ తెలంగాణ :ఆగస్ట్ 29 (తొర్రూర్ డివిజన్** :పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి గారు నియోజకవర్గంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై, అలాగే ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు విసుగుచెంది నేడు తొర్రూరు లోని ఝాన్సీ రెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో రాయపర్తి మండలం కొండాపురం గ్రామానికి చెందిన సుమారు 100 మంది గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో ఝాన్సీ రెడ్డి గారి సమక్షంలో చేరారు. సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఝాన్సీ రెడ్డి గారు పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. భవిష్యత్తులో తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే అని ఈ నిరంకుశ పాలన త్వరలోనే అంతమవుతుందని వారికి ఝాన్సీ రెడ్డి గారు భరోసా ఇచ్చారు.కొండా పురం గ్రామం నుంచి రామగిరి వెంకటాచారి, గాదె కుమార స్వామి, వార్డ్ మెంబర్ గాదె పెంటమ్మ, మహిళా సంఘం నాయకురాలు చిన్నపల్లి పార్వతమ్మ, గాదె ఉప్పలయ్య, చిన్నపల్లి కిష్టయ్య, గాదె ఉప్పలయ్య, మేడి బిక్షం, కొండేటి బిక్షం,కొండేటి వెంకన్న, దొనగాని వెంకన్న, మేడి రాము, గాదె కుమార్,గాదె యాకయ్య, గాదె మాకాంత, గాదె లక్ష్మి, మేడి లచ్చమ్మ, గాదె ఎల్లమ్మ,





# పోగొట్టుకున్న సెల్ ఫోన్లు కనిపెట్టి అప్పగించిన ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్



**వలిగొండ ఆగస్టు 29 శుభ తెలంగాణ** :వలిగొండ మండలమండల కేంద్రంలో వేర్వేరు చోట్ల సెల్ ఫోన్లు పోగొట్టుకున్న ముగ్గురు వ్యక్తుల ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో సెల్ ఫోన్లను గుర్తించి మంగళవారం అందజేసినట్లు వలిగొండ ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ తెలిపారు ఇటీవల సెల్ ఫోన్లు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకున్న బాధితులు మల్లేపల్లి గ్రామానికి చెందిన పల్లెర్ల రాజు ఎంపీటీసీ దుప్పల్లి గ్రామానికి చెందిన గూడ బోయిన శ్రీనివాస్ ఆరూరు గ్రామానికి చెందిన కళ్లెం బాలకృష్ణ వారి వారి సెల్ ఫోన్లను అందజేశారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సెల్ ఫోన్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు సెల్ ఫోన్ తో సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి అందజేసినందుకు ఎస్ఐకి వారు కృతజ్ఞతలు తెలిపారు

# తెలుగు భాష దినోత్సవ వేడుక నునిర్వహించిన మాంటిస్సోరి హై స్కూల్

- అలరించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు

**వలిగొండ ఆగస్టు 29 శుభ తెలంగాణ** :వలిగొండ మండల కేంద్రంలోని మోంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో నేడు తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది.

అమ్మతో కష్టసుఖాలు పంచుకునే భాష ప్రస్తుత కాలంలో బరువైపోతోంది. కొత్త పదాల సృష్టి కరువైపోతోంది. ఒకప్పుడు భాషను నేలకు దించి సాహిత్యాన్ని సామాన్యులకు దగ్గర చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి నేడు. తెలుగు భాష కనుమరువు అవుతూ ఇంగ్లీష్‌బాట పట్టే రోజులు ఉన్నాయి. ఎక్కడ చూసినా తెలుగు కాకుండా ఇంగ్లీష్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే గతంలో ఏపీ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి బోర్డు కూడా తెలుగులో ఉండాలని ఆదేశాలు జారీ చేశాయి. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే భాష కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ ఏటా ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము. కానీ గిడుగు రామ్మూర్తి ఏ ఉద్దేశంతో పోరాటం చేశారో.. ఆ ఉద్దేశం మాత్రం నెరవేరడం లేదు. తెలుగు భాష కనుమరుగైపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి తెలుగువాడిపై ఉంది. అయితే ఈ మధ్యన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఘనంగా తెలుగు భాష దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయం తీసుకోవడం విశేషం.


తెలుగు భాష మాతృ భాషను పాఠశాలల్లోనూ సజీవంగా ఉంచేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాలు తెలుగు భాష కనుమరుగు కాకుండా ఎంతో కృషి చేస్తున్నాయి.

ఈ సందర్బంగా వేమన, సుమతీ శతకాలు వంటి పద్యాలు, కవితలు, వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు, నృత్య పోటీలు నిర్వహించి ప్రోత్సాహకాలు అందించి విద్యార్థులకు తెలుగు భాషపై మమకారం పెంచే విధంగా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి.




# కాంగ్రెస్ పార్టీతోనే పాలకుర్తి అభివృద్ధి సాధ్యం.

కాంగ్రెస్ తొర్రూరు మండల అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి.



**శుభ తెలంగాణ : ఆగస్ట్ 29 (తొర్రూర్ డివిజన్** :కాంగ్రెస్ పార్టీతోనే పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి సాధ్యపడుతుందని తొర్రూరు కాంగ్రెస్ మండల్ అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని టీ క్యా తండా,దుబ్బ తండా సోమవారం,గ్రామాలలో గ్రామాలలో కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దుబ్బ తండా గ్రామ అధ్యక్షుడిగా బాదావత్ లింబ, ప్రధాన కార్యదర్శిగా జాటోత్ వరుణ్ టీక్యా తండా అధ్యక్షుడిగా జాటోత్ సురేష్, ప్రధాన కార్యదర్శిగా జాటోత్ ప్రవీణ్ సోమరం గ్రామ అధ్యక్షుడిగా కక్కర్ల సహదేవ్ ప్రధాన కార్యదర్శిగా సముద్రాల రాజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా జక్కుల రామిరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కార్యదర్శులు కమిటీ అందరూ పార్టీని బలోపేతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ అభివృద్ధి కూడా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కమిటీ సోమరం గ్రామం మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు కుందూరు విద్యాకర్ రెడ్డి కోఆర్డినేటర్లు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్, జాటోత్ రవి నాయక్, మేకల కుమార్, కాందాడి అశోక్ రెడ్డి, నల్లపు రాజు, ఉష, సుంచు సంతోష్, బచ్చలి లక్ష్మణ్, లాక్య నాయక్ , రాయి పెల్లి రాజు, మొగుళ్ళ లింగన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి: స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..




ఎల్బీనగర్, ఆగస్ట్ 29 శుభ తెలంగాణ : ప్రజల సమస్యలు పరిష్కరించాలని పలు కాలనీలలో రోడ్లు, పార్కు స్థలాలకు కాంపౌండ్ వాల్స్, మరియు పార్క అభివృద్ధి, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ ను మర్యాదపూర్వకంగా బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కలసి వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన జోనల్ కమిషనర్ కాలనీలకు దశలవారిగా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## ఓట్ల కోసం వస్తే తరిమికొడుతాం .....

- ఉన్న వాళ్ళకి దళిత బందుస్తున్నారు
- అర్హులైన వారికి అన్యాయం చేస్తున్నారు
- దళిత బందు ఇస్తే అందరికీ ఇవ్వండి లేకపోతే రద్దు చేయండి



(కంగ్టి, ఆగష్టు 30 శుభ తెలంగాణ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని దెగుల్వడి గ్రామానికి చెందిన దళిత మహిళలు కంగ్టి చౌరస్తా నుండి ర్యాలిగ కంగ్టి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది దళిత మహిళలు మాట్లాడుతూ అర్హులైన కుటుంబానికి దళిత బంధు ఇవ్వకుండా అనుహరులైన కుటుంబానికి దళిత బంధు ఇస్తున్నారని వారు వపోయారు, బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలలో దళిత బంధు పథకం ఒకటి, ఈ దళిత బంధు పథకం క్షేత్రస్థాయిలో పోయి అర్హులైన వారు ఎవరో గుర్తించి వారికి ఇవ్వాల్సింది పోయి బిఆర్ఎస్ కార్యకర్తలకు రాజకీయ పలుకుబడి ఉన్న వాళ్లకు, అన్ని రకాల అభివృద్ధి చెందిన కుటుంబాలకు దళిత బంధుస్తున్నరని వారు అన్నారు, రెక్కాడితే గాని డొక్కాడనటువంటి మా కుటుంబాల్ని ఎవరు పట్టించకుంటలేరని అన్నారు, మాకు ఎలాంటి రాజకీయ సహకారం లేదు కనుక ఇయాల మాకు దళిత బందు ఇవ్వడం లేదని వారు అన్నారు, మా దళిత మహిళలు కనీసం ఉండడానికి కూడా ఇల్లు లేని వారి కుటుంబాలు ఎన్నో ఉన్నాయని కనీసం వాళ్ళని కూడా గుర్తించకుండా సొంత కార్యకర్తలకు దళిత బంధిస్తున్నారని వారన్నారు, స్థానిక సర్పంచ్ను అడిగినప్పుడు దళిత బంధు నేనెవరికీ ఇవ్వడం లేదని మీకు కావలిస్తే నేను నాపొలం అమ్మి ఇస్తానని దాటివేత ధోరణిలో మాట్లాడుతున్నారని వారన్నారు,ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి క్షేత్రస్థాయిలో పోయి సర్వే చేసి అర్హులైన కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని వారు కోరారు, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముందు తిరిగే దళిత నాయకులే ఈ దళిత బంధు తీసుకుంటున్నారని వారు వాపోయారు ఓట్ల సమయంలో మేము గుర్తువచ్చినపుడు మరి ఇప్పుడెందుకు మేము గుర్తుకురామని వారు ప్రశ్నించారు? ఇప్పుడైనా మా దళిత కుటుంబాలను గుర్తించి అర్హులైన కుటుంబాలకు దళిత బందువ్వాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల మరోసారి మా కాలనీలోకి వస్తే తరిమి తరిమి కొడతామని దళిత మహిళలు అన్నారు.

## పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ ఎదుట అక్రమ నిర్మాణాలపై ధర్నా..

- పాపయ్యగూడలో వెలిసిన గుడిసెల్లో మౌలిక వసతులు కల్పించాలి..
- రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రాచారి...




అబ్దుల్లాపూర్మెట్, ఆగస్టు 29 శుభ తెలంగాణ :అక్రమ నిర్మాణాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించింది. కుంట్లూరు, పాపయ్యగూడలో వెలిసిన గుడిసెల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేసింది. వందలాదిమంది సీపీఐ కార్యకర్తలు, గుడిసెవాసులు కార్యాలయం ఎదుట బైఠాయించారు. రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రాచారి మాట్లాడుతూ... పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. పాలకవర్గం, అధికారులు కుమ్మక్కై ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. 60 గజాల స్థలంలో ఇల్లు నిర్మించు కుంటే అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేసే అధికారులకు భారీ భవంతుల్లో అక్రమాలు కనిపించడం లేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. తక్షణమే పాపయ్యగూడాలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమాకుల జంగన్న, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, సిపిఐ పార్టీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర హరి సింగ్ నాయక్, ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వేణుగోపాల చారి, సిపిఐ పార్టీ నాయకులు కేతరాజు నరసింహ, ఏశాల నరసింహ, పొన్నాల యాదగిరి, సైదులు ముదిరాజ్, పుల్లయ్య ధూపం నిరంజన్, మహిళ నాయకురాలు సిహెచ్. సుజాత, దేవమ్మ, భూఖ్య క్రాంతి, సుభద్ర, చందన, హయత్ నగర్ సుజాత, సరిత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం హామీలను అమలు చేయాలి

టిడిపి మండల అధ్యక్షులు యాచారం రవిందర్ గౌడ్

శుభ తెలంగాణ :చింతపల్లి మండల కేంద్రంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చింతపల్లి మండల తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు భారాస ప్రభుత్వం చేసిన వాగ్దానాలను తుంగలో తొక్కి గంగలో కలిపింది పేదలకు మూడు ఎకరాల భూమి కానీ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఉపాధి నిరుద్యోగ భృతి ఇవ్వలేదు బలహీన వర్గాలకు పక్కా గృహాలు ఇవ్వలేదు మహిళలకు మహిళా అభివృద్ధి సాధికారత శూన్యం గ్రామీణ రహదారులు అస్తవ్యస్తంగా ఉండి ప్రయాణం సంకట స్థితిలో పడిందిదింపుడు కళ్ళెం ఆశ లాగ గృహలక్ష్మి పేరు పెట్టి మూడు రోజుల గడువు పెట్టి పేదలను దరఖాస్తులు చేసుకునే అవకాశం ఇవ్వకుండా ఆందోళనకు గురి చేశారు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు వైఖరి నియంతలను గుర్తు చేస్తుంది వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం శ్రేణులు తగిన బుద్ధి చెబుతారని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యాచారం రవిందర్ గౌడ్ హెచ్చరించారుఈ కార్యక్రమంలో



తెలుగు దేశం మండల అధికార ప్రతినిధి మాజీ సర్పంచ్ శ్రీ కొమ్ము యాదయ్య జాంభవ , సిద్దగోని నర్సింహ, రెడ్డగోని పెద్దయ్య, సత్తయ్య, లస్కర్ జాంగీర్, నసర్లపల్లి వెంకటయ్య ముదిరాజ్,కుకుడాల శ్రీను, వనం యాదగిరి ,తదితరులు పాల్గొన్నారు

## సేంద్రియ పద్ధతులతో అధిక దిగుబడులు.

- లోడి సాంఘిక సేవ సంస్థ ఆధ్వర్యంలో.

గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :గూడూరు మండలంలో లోడి సాంఘిక సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉజ్వల ప్రోజెక్ట్ కారితాస్ ఇండియా సహకారం తో కొబల్ తండా లో వ్యవసాయంలో సేంద్రియ పద్ధతులు, జీవామృతం తయారీ విధానం పై అవగాహన కల్పించారు. లోడి సంస్థ డైరెక్టర్ ఫాదర్ యస్. ఇన్న రెడ్డి మాట్లాతు ఆరోగ్యకర ఆహార పంటలు పండించడంలో సేంద్రియ పద్ధతులు అవాలవాటు చేసుకోవాలని రసాయన మందులకు బదులు ఆవు పేడ తో జీవామృతం, ఘన జీవామృతం తయారు చేసుకొని వాడుతు ఆరోగ్యమైన పంటలు పండించ వచ్చని రైతులకు పేర్కొన్నారు. ముఖ్య వక్త గా వాచకం వివరిస్తూ జీవామృతం తయారు చేసి చూపించి పంటకు ఎలా వాడాలో వివరించారు. నేలను సారవంతం చేయడం లో ఈ ద్రావణం మట్టిని బలంగా




చేసే కోటను కోట్ల శీలింద్రాలు, సూక్ష్మ జీవులను ఉత్పత్తి చేస్తాయని దీన్ని భూమికి నీటి తో పరించాలని వివరించారు. పంటకు ఆశించే పురుగు ఉధృతిని బట్టి బ్రాహ్మాశ్రం ద్రావణం, నిమస్రం పిచికారీ విధానాలు వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కోఆర్డినేటర్ కె. సురేష్ మరియు కార్యకర్తలు కె. పిచ్చిరెడ్డి. కె. మురళి, మరియు రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు కెసిఆర్ అండ

వికలాంగుల నల్గొండ జిల్లా ప్రధానకార్యదర్శి నర్రవుల నరేందర్

న్యూస్ ఇండియా శుభ తెలంగాణ :చింతపల్లి మండలంలోని నెల్వలపల్లి గ్రామంలో వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం 3016 రూపాయాల పింఛన్ ను 4016 రూపాయలకు పెంచిన సందర్భంగా కేసిఆర్ చిత్ర పటానికి వికలాంగులు పాలాభిషేకం చేశారు వికలంగుల ప్రధానకార్యదర్శి. నర్రవుల నరేందర్, మాట్లాడతు వికలాంగులకు కేసిఆర్ అండగా నిలిచారు వికలాంగులకు సంబంధించిన సంక్షేమ పథకాలు ఇవ్వాలి ఈ కార్యక్రమంలో పగిళ్ళ సైదులు,



గజ్జెల శ్రీనివాస్ రెడ్డి, రాములమ్మ, నక్క లక్ష్మయ్య, గ్రామశాఖ పోలగోని మహేందర్ గార్లపాటి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కి రాఖీలు కట్టిన చిన్నారులు...



కుత్బుల్లాపూర్ ఆగస్టు 29 శుభ తెలంగాణ :ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని రాఖీ పౌర్ణమి సందర్బంగా బౌరంపేట్ లోని శ్రీకర స్కూల్ చిన్నారులు శంభీపూర్ కార్యాలయంలో కలిసి రాఖీలు కట్టారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ విద్యార్థులకు రాఖి పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం.

శుభ తెలంగాణ :–పీర్జదిగుడా నగర పాలక సంస్థ పరిధిలోని 4 వ డివిజన్ కి చెందిన యసారం వెంకటేష్ గారి సతీమణి కి అనారోగ్యం వల్ల జరిగిన వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయ నిధి ద్వారా 1,50,000 రూపాయల ఆర్థిక సహాయం తెలంగాణ రాష్ట్ర ఉపాధి మరియు కార్మిక మంత్రి చామకూర మల్లారెడ్డి చేతుల మీదిగా అందచేసిన 4 వ డివిజన్ కార్పొరేటర్ యసారం మహేశ్వరి మహేష్ 5 వ డివిజన్ కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణ గౌడ్ బి ఆర్ ఎస్ నాయకులు యసారం విగ్నేశ్వర్, ఏ. మధు గౌడ్,మేడోజు రామాచారి,కె సందీప్ గౌడ్



తదితరులు



కుత్బుల్లాపూర్ ఆగస్టు 29 శుభ తెలంగాణ :కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ గా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మహేందర్ ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని ఈరోజు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## మేరు కులసంఘనికి క్షమాపణ చెప్పాలి ఎమ్మెల్యే

- మేరు కులసంఘం అధ్యక్షులు
- వెన్నం శేఖర్




న్యూస్ ఇండియా శుభ తెలంగాణ :చింతపల్లి మేరు కులసంఘం నాయకులు.నాడు బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మంత్రివర్యులు రోడ్ షోలో మేరు కులాని కించపరిచే విధంగా మాట్లాడినారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తక్షణమే మా మేరు కులస్తులకు క్షమాపణ చెప్పాలి లేని యెడల రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని మరియు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తారు చింతపల్లి మండల అధ్యక్షుడిగా వెన్నం శేఖర్ డిమాండ్ చేశారు కార్యక్రమంలో రేణిగుంట్ల వెంకటయ్య, పానుగంటి రాము, తాల్లపల్లి చంద్రశేఖర్,రాపర్తి సతీష్ కొక్కు శివ తదితరులు పాల్గొన్నారు

## గుండెపోటుతో కానిస్టేబుల్ అశోక్ మృతి



గీసుగొండ, శుభ తెలంగాణ :వరంగల్ జిల్లా గీసుకొండ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న అశోక్ గుండెపోటుతో మరణించారు. రోజువారి విదులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అశోక్ మంగళవారం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గాంధీనగర్ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్లో రాగి జావా పంపిణీ...




కుత్బుల్లాపూర్ ఆగస్టు 29 శుభ తెలంగాణ : జగద్గిరిగుట్ట. రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ ప్రభుత్వ ప్రాథమిక ప్రైమరీ స్కూల్లో. మంగళవారం స్కూల్ విద్యార్థులకు స్కూల్ హెచ్ఎం సుందర్. రావు. బి ఆర్ఎస్ యువజన నాయకులు. జల్దా లక్ష్మినాథ్ విద్యార్థులకు రాగి జావా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం సుందర్ రావు , జల్దా లక్ష్మీ నాథ్ మాట్లాడుతూ. మన ఊరు మన బడి లొ భాగంగా ప్రాథమిక పాఠశాల లొ రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన పది. గ్రీన్ బోర్డులను అన్ని తరగతి గదిలలో ఏర్పాటు చేయడమైనది.విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు. నాణ్యమైన విద్యను కూడా అందిస్తున్నామని తెలిపారు. రాగి జావా పిల్లల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

## భాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**శుభ తెలంగాణ :**పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలం చిట్యాల గ్రామం లో మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈదురి సైదులు తండ్రి ఈదూరి వెంకటాద్రి(70) నిన్న మరణించారు.విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దసాని సురేష్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి వెంకటాద్రి పార్థివదేహానికి పూలమాల వేసి ఈదురు సైదులు గారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది,ఇంటి పెద్దదిక్కు తండ్రి చనిపోవడం చాలా బాధాకరం అని అన్నారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి,ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి, బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు బీసు హరికృష్ణ,చిట్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తొర్రూర్ రాజీవ్ గృహకల్ప కాలనీకి బస్సు పునఃప్రారంభం..

ప్రారంభించిన కౌన్సిలర్లు నక్క శివలింగం గౌడ్, కాకుమాను సునీల్, డిపో మేనేజర్ రఘు..



**అబ్దుల్లాపూర్మెట్, ఆగస్టు 29 శుభ తెలంగాణ :**తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్ స్థానిక కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్ప తోరూర్ నుండి కోఠి ఉమెన్స్ కాలేజ్ బస్సును ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి డిపో మేనేజర్ రఘు, 18వ వార్డు కౌన్సిలర్, పిసిసి ప్రధాన కార్యదర్శి కాకుమాను సునీల్, హయత్ నగర్ డిపో కంట్రోలర్ పి. శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కరోనా వచ్చినప్పటి నుండి గత మూడు సంవత్సరాల నుండి రాజీవ్ గృకల్ప కాలనీకి బస్సు రవాణా సౌకర్యం నిలిపివేయడం ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడ్డారు. తిరిగి కరోనా తర్వాత బస్సు సర్వీసు ప్రారంభించడం కాలనీ ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని వ్యక్తం చేశారు. తిరిగి బస్సు ప్రారంభం కావడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కాకుమాను సునీల్ మాట్లాడుతూ కాలనీవాసులందరూ ఈ బస్సు సర్వీసును వినియోగించుకోవాలని అన్నారు. ఏ ఇతర కారణాలవల్ల బస్ సర్వీసు నిలిపివేయవద్దని డిపో మేనేజర్ ని కోరారు. కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్ కొన్ని రోజుల నుండి డిపో మేనేజర్ రఘు తో మాట్లాడి కాలనీ ప్రజలు స్కూల్, కాలేజీ విద్యార్థులు బస్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని డిపో మేనేజర్ కు తెలియజేయడంతో తక్షణమే స్పందించి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినందుకు బస్ డిపో మేనేజర్ రఘు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వందేటి గోపాల్ రెడ్డి, నల్లపరాజు సైదులు, బచ్చికల్లా కిషన్, రామకృష్ణ, యాదగిరి, కరీం, అమర్ సింగ్, శ్రీను, సువర్ణ, అనిత, విజయ, జయమ్మ, కాలనీ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు.



**శుభ తెలంగాణ :**తెలంగాణలో ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు ప్రవేశపెడుతున్న పథకాలు, అభివృద్ధి దిశగా పయనిస్తున్న తెలంగాణలో ఇక మరీ ఏ పార్టీ కూడా తెలంగాణలో పాలించదు అన్న విషయానికి వచ్చి గూడూరు మండలం అయోధ్యపురం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బిరవెల్లి భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రజలకు అవసరమైన పథకాలతో పాటు అన్ని కులాల వారీగా మతాల వారీగా ప్రాంతాల వారీగా ప్రజలను కాపాడుకునే నాయకుడు ఒక్క చంద్రశేఖర రావు మాత్రమే అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భరత్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీరవెల్లి వేణుగోపాల్ రెడ్డి, మండల కార్యదర్శి నూకల సురేందర్, టౌన్ అధ్యక్షులు చీదురు వెంకన్న, మాజీ ఎంపీటీసీ అయిలబోయిన సమ్మక్క, మండల్ కోఆప్షన్ సభ్యులు ఎండి రహీం మండల నాయకులు కలసాని వేణుమాధవ్ రెడ్డి, పెసరి శివ, పుట్ట ఐలయ్య, బోడ ఎల్లయ్య, చీదుర్ హరీష్, బత్తుల యాదగిరి, వార్డు మెంబర్ దోమసారయ్య,పసునూరి రత్నం ,నీలం సతీష్,హైమద్, వెంకన్న,కారు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం..

పిన్సిపాల్ డాక్టర్ కె. జోత్స్న ప్రభ...



**ఎల్బీనగర్, ఆగస్ట్ 29 శుభ తెలంగాణ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో మంగళవారం గిడుగు రామమూర్తి పంతులు జయంతిని 'తెలుగు భాషా దినోత్సవం గా' తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జోత్స్న ప్రభ అధ్యక్షత వహిస్తూ 'పరభాషా జ్ఞానాన్ని సంపాదించు కానీ తెలుగు భాషలోనే సంభాషించు' అంటూ తెలుగు భాష కమ్మదనాన్ని, తెలుగు పద్యంలోని సొంపును, వ్యాకరణ లోని ఇంపును, ముఖ్యంగా వాడుక భాషలోని మాధుర్యాన్ని విద్యార్థులకు సోదాహరణంగా వివరించారు. ఇతర భాషా పదాలు వాడకుండా తెలుగులోనే విద్యార్థులు కొన్ని నిమిషాలైనా మాట్లాడడం నేర్చుకోవాలని సూచించారు. తెలుగులో ఎంతోమంది మహాకవులు, వాగ్గేయకారులు, శతక కర్తలు, అవధానులు భాషను, సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని వారి గురించి కొంతైనా అవగాహన కల్పించుకోవాలని విద్యార్థులకు సూచించారు.
ఈ కార్యక్రమానికి తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ కే.సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించగా వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారుఖీ, తెలుగు అధ్యాపకులు డాక్టర్ చింతల రాకేష్ భవాని, డాక్టర్ గంజి శశిధర్, ఎం. సరస్వతి తెలుగు భాష గొప్పదనం గురించి గొప్పదనం గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, డాక్టర్ రవీందర్, డాక్టర్ గీతా నాయక్, డాక్టర్ జహీదా బేగం, డాక్టర్ సునీత, రమాదేవి, డాక్టర్ ఉపేందర్, సుభాషిణి, ఏలేందర్, రజిత, దుర్గ ఏడుకొండలు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం గ్రామంలో నిరుపేదలైన కులవృత్తిదారులకు దక్కని బీసీ బంధు పథకం..?

బీసీ బంధు పథకం ఉద్యోగులక, వార్డు మెంబర్ లక, లేక నిరుపేదలక..

కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుండ గాని వెంకన్న విమర్శ

బీసీ బంధు ఏ ప్రతిపాదికన ఎంపిక చేశారు

బీసీ బంధు పథకం పై చర్చకు సిద్ధం కాంగ్రెస్ పార్టీ



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**రామన్నగూడెం గ్రామంలో ప్రభుత్వ పథకాలు అసలైన లబ్ధిదారులకు కాకుండా సర్పంచ్ అనుచరులకే వస్తుండడంతో గ్రామంలో అసలైన లబ్ధిదారులు నిరాశకు గురైనరు. కులవృత్తులకు బీసీ బంధు పథకం కెసిఆర్ ప్రకటించడంతో ఆనందంతో ఉన్న కులవృత్తుల దారులు ఒక్కసారిగా నిరాశ చెందారు.చేద్దామంటే పని లేక పెట్టుబడికి పైసలు లేక కేసీఆర్ కులవృత్తుల సహాయం కింద లక్ష సాయం ప్రకటించడంతో వారిలో ఒక మనోధైర్యం వచ్చింది కానీ అవి ఒకేసారిగా అర్హులైన వారికి కాకుండా సర్పంచ్ అనుచరులకు రావడంతో కూలవృత్తుల దారులంతా నిరాశ చెందారు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని పేదవారికి అందించే పథకాలతో పేదవారి కళ్ళల్లో ఆనందం చూస్తే ఆ నాయకుడు కనపడాలి అది అసలైన నాయకత్వం అంటే అని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గుండ గాని వెంకన్న అన్నారు.

## తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కొంతమంది గ్రామపంచాయతీ సెక్రటరీలు

- ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలవాల్సిన అధికారులు తమ చేతులు తడిపితేనే ప్రజల వద్దకు పథకాలు
- కొన్ని గ్రామపంచాయతీలో సెక్రటరీలు సర్పంచ్ అడుగులకు మడుగులోతుతూ వ్యవహరిస్తున్నారు
- అన్నీ తెలిసిన మండల ఉన్నత స్థాయి అధికారులు పట్టించుకోని వైనం

**టేకులపల్లి ఆగస్టు 29 శుభ తెలంగాణ :**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో ప్రజల వద్దకు చేరాలంటే గ్రామపంచాయతీ కార్యదర్శులు కీలకంగా మారుతున్నారు ఏ పథకంలోనైనా పెన్షన్ అయినా కళ్యాణ లక్ష్మి అయినా ప్రజల వద్ద నుండి డబ్బులు తీసుకుంటూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తూ టేకులపల్లి మండలంలోని కొన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శిలు తమ ఇష్టారాజ్యంగా వివరిస్తున్నారు పథకాల కోసం వెళితే ఇంటి పన్ను అప్పుడు కట్టాల్సిన పరిస్థితులు పోడు భూముల పట్టాల విషయంలో కొన్ని పంచాయతీలు అయితే సర్వే సమయంలో 500 నుండి 1500 దాకా వసూలు చేసిన పరిస్థితులు ఉన్నాయి దీనికి తోడు స్థానిక సర్పంచ్ అడుగులకు మడుగులు ఒత్తుతూ కార్యదర్శులు పనిచేస్తున్నారు మండలంలోని అధికారులు మాత్రం నిమ్మకు నీరుతున్నట్టుగా వ్యవహరిస్తున్నారు ప్రభుత్వ సంక్షేమ ప్రజల వద్దకు నేరుగా వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా పోతుంది ఈ దుస్థితి నుండి ప్రజలను బెదిరింపు దూరని నుండి అధికారులు ఒకరిద్దరిపై చర్యలు తీసుకుంటే తప్ప పంచాయతీ సెక్రెటరీ మారే పరిస్థితి ఉండదు


## బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ తాసిల్దార్, ఆర్డీవో లకు వినతి పత్రం..

- ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.వి కృష్ణ ప్రసాద్..



**ఎల్బీనగర్, ఆగస్ట్ 29 శుభ తెలంగాణ :**తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.వి కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో సరూర్నగర్ మండల్ ఆఫీస్ తాసిల్దార్, ఆర్డీవో లకు బిఆర్ఎస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకట్ గాంధీ, యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మురళీధర్ రెడ్డి, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ బాబాయ్, ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చంద్రశేఖర్, విజయనేత, బిక్షపతి, గిరి యాదవ్, పంగా గౌతమ్, మల్లేష్, బేగా రవి, శ్రీనివాస్ కశ్యప్, ఖాదర్, మహేష్, రజనీకాంత్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవంగర ఎక్స్ రోడ్డును ప్రత్యేక గ్రామపంచాయతీ చేయాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కి వినతిపత్రం



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డును ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని మంగళవారం రోజున మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎక్స్ రోడ్డు వాసులు మాట్లాడుతూ పెద్దవంగర గ్రామం ఎక్స్ రోడ్డుకి 2.5 కిలోమీటర్ల దూరం ఉండడంతో, గ్రామస్తులు వృద్దులు, వితంతువులకు రేషన్, పెన్షన్ తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని, దాంతో పాటు ఎక్స్ రోడ్డులో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు హైవే రోడ్డు దగ్గర ఉందని, మున్ముందు ఎక్స్ రోడ్డులో అన్ని సౌకర్యాలకు అనుకూలంగా ఉంటుందని మంత్రితో తెలిపారు.దానికి మంత్రి సానుకూలంగా స్పందించి నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేసేవిదంగా చూస్తన్నానరు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ అనపురం రవి, వార్డు మెంబెర్ ఎడ్ల సతీష్ రెడ్డి, నాయకులు ధర్మరపు యాకయ్య, మధుసూదన్ రెడ్డి, రాంపాక నారాయణ, స్వామి, బాలాజీ, రాజు, జానీ పాషా, యాకయ్య, చంద్రమౌళి, సతీష్, నివాస్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణించండి..! లక్కీడ్రా బహుమతులు పొందండి..!!



హయత్ నగర్ – 1 డిపో మేనేజర్ రఘు..

**ఎల్బీనగర్, ఆగస్ట్ శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ తరుపున ముందుగా ప్రయాణికులు దేవుళ్ళ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ వివాహది శుభాకార్యాలు, రాఖీ పండుగను పురస్కరించుకొని బస్సులలో ప్రయాణం చేసిన వారికి లక్కీడీప్ ద్వారా బహుమతులు అందజేయాలనీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ పిలుపులో భాగంగా హయత్ నగర్ – 1 డిపో మేనేజర్ రఘు హయత్ నగర్ బస్టాండులో లక్కీడీప్ బాక్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆగస్ట్ 30, 31 తేదీలలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేసిన వారి టికెట్ వెనుకాల వారి ఫోన్ నెంబర్ వ్రాసి బాక్స్ లో వేసినచో వారికి బహుమతులు అందజేస్తాము అని తెలిపారు.

## బ్రిలియంట్ లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**సారపాక ఆగస్ట్ 30 శుభ తెలంగాణ ::**స్థానిక సారపాక బ్రిలియంట్ హై స్కూల్ నందు గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం ను బ్రిలియంట్ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాష ప్రాముఖ్యత పై వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించడం జరిగింది.
ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ బి ఎన్ ఆర్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేశారు.అనంతరంతెలుగు భాష దినోత్సవం పురస్కరించుకొని బ్రిలియంట్ విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ కుమారి తెలుగు భాష గొప్పతనాన్ని వివరిస్తూ మన మనుగడ కోసం ఇతర భాషలను నేర్చుకున్న మన అమ్మ భాష అయినటువంటి తెలుగు భాషను గౌరవించడం మనందరి బాధ్యత అని తెలియజేశారు . బ్రిలియంట్ విద్యా సంస్థల తరపున తెలుగు ఉపాధ్యాయురాలిని శాలువా పుష్ప గుచ్చం తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ బి ఎన్ ఆర్ ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ కుమారి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com